19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 18 జూన్ 2025 పేజీలు : 8

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షల వెల్లువ

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 : జగిత్యాల జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు షహేరాజ్ ఉద్దీన్ మోసిక్ తదితరులు పాల్గొన్నారు.












- బాధితులకు ఓదార్పు..నిందితులపై కఠినం
- లాండ్ ఆర్డర్ సక్రమంగా అమలు
- జగిత్యాల జిల్లాపై ఎస్పీ అశోక్ కుమార్ ముద్ర

# ఏడాదిలో ఎంత మార్పు








**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17:** వచ్చాము.. కొంత కాలం ఉన్నాం,తిరిగి వెళ్లామా ? ప్రభుత్వ అధికారుల తీరు ఇలాఉంటుంది. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అలా కాదు.ఏం చేశాం .పోలీస్ శాఖ ఎంతమంది భాదితులకు సాయం చేశామన్నది ముఖ్యం.ఏడాది పాలనలో తన మార్కును చూపిస్తూ సామాన్యులకు భరోసా కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంను సక్సెస్ గా నడిపిస్తూ ఇతరప్రాంతాలకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అడ్డుకట్ట వేయగలిగారు. నేరం చేస్తే శిక్ష తప్పదనే భావన నేరస్తులు కల్పిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర కృషి చేస్తూ కింది స్థాయి అధికారులతో సమన్వయం చేస్తూ జిల్లాను ఎంతో ముందుకు నడిపించారు. ప్రతి ఫిర్యాదుదారుతో నేరుగా మాట్లాడుతూ సాధారణ జనాలతో మమేకమవుతున్న యువ ఐపీఎస్ అధికారి అశోక్ కుమార్ వినూత్న ఒరవడికి కేరాఫ్ గా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి విడిపోయి జగిత్యాల జిల్లా ఏర్పడిన తర్వాత ఆరవ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన యువ ఐపీఎస్ అధికారి అశోక్ కుమార్ పాలనలో తనదంటు ఒక మార్కును చూపిస్తూ ప్రజలకు దగ్గరవుతూ, శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షిస్తూ నేరాలను అదుపులోకి తెస్తూ ప్రజలకు భరోసానిస్తూ నేరం చేసిన వారికి శిక్ష తప్పదు అనే భావనను అక్రమార్కుల్లో కలిగిస్తూ అదే సమయంలో యూనిఫామ్ ఉన్న ప్రతి పోలీసు సాధారణ పౌరుడైన అని, ప్రతి సామాన్యుడు యూనిఫామ్ లేని పోలీసేనని మాటలకు జీవం పోస్తూ ఎస్పీగా ఏడాది పాలన జిల్లాలో క్రైమ్ పై ఉక్కు పాదం మోపిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పై ప్రత్యేక కథనం.....

**శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యత.....**

అశోక్ కుమార్ ఐపీఎస్ తన ఏడాది పాలనలో శాంతిభద్రతలకు కాపాడడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నేరాలపై ఉక్కు పాదం మోపడం ద్వారానే నేరం చేయాలని ఆలోచన నేరస్తులకు రాకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. ఏదైనా సమస్య వస్తే పోలీసులను సంప్రదించాలని ఆలోచన సామాన్య జనాల్లో కలిగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారు. జిల్లాలో జరిగిన ఎలాంటి సంఘటనల పైన త్వరగా స్పందిస్తూ వాటిని ఆదిలోనే అంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా జాతరలు ,పండగలు, జయంతి ఉత్సవాల్లో, ఎమ్మెల్సీ ఎన్నికలు పై ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా నిర్వహించగలిగారు. రాత్రి సమయంలో గస్తీని పెంచడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చును ఉద్దేశంతో పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి క్యూఆర్టీ బృందాల చే పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

**న్యాయస్థానాల ద్వారా నేరం చేసిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడే విధంగా ప్రత్యేక చర్యలు..**

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తున్నారు.గడిచిన సంవత్సర కాలంలో 106 మంది నిందితులకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించడం జరిగింది ఇందులో జీవిత ఖైదు 16 మ0ది నిదితులకు,25 సంవత్సరాలు ఒక్కరికీ, 20 సంవత్సరాలు

-2లో

## ఆన్ లైన్‌తో మోసాలకు గురికావద్దు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఎన్ టి పి సి) జూన్ 17** ఆన్ లైన్ తో మోసాలకు గురి కావద్దు అని షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్సై లావణ్య అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో ఎన్. టీ. పి. సి, ఎఫ్. సి. ఐ, ఎక్స్ రోడ్ లోని ఆటో డ్రైవర్స్ కీ షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ విద్యార్థులకు ఉచిత ఆటో సౌకర్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 17.** కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కొరకు ఆటో రిక్షాలను ఏర్పాటు చేశారు. దూర ప్రాంతం . నుండి వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చుతో ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవడండి. పాటు విద్యార్థుల సంఖ్య ను పెంచుకోవడం కోసం చేస్తున్న కృషిలో భాగంగా గత సంవత్సర కాలంగా అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వ హిస్తూ. తమ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ.. గత ఏప్రిల్ నెలలోనే కరపత్రాలు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తల్లి దండ్రులకు ఆర్థిక భారం లేకుండా, దారిలో విటు వంటి ఇల్లందులు లేకుండా సురక్షితంగా పాఠశాలకు చేరు మనే విధంగా మైకు దీవి రా ప్రచారం చేసుకుంటూ విద్యార్థులను పాఠశాలరు. తరలించారు.ఈ కార్య క్ర మంలో ప్ర ధానోపాధ్యాయులు ఇస్మాయిల్, సహ ఉపాధ్యాయులు షంషుద్దీన్, శంకర్, రీసుర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమాతోనే కుటుంబంలో ధీమా

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మహబూబాబాద్) జూన్ 17.** జీవిత బీమా తోనే కుటుంబం ధీమాగా ఉంటుందని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ బండి విద్య కుమార్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రమైన చిర్రకుంట తండా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ రమేష్ టి పి సి సి సభ్యులు దశ్రు నాయక్ మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్ కుమార్ మాట్లాడుతూ భూక్యా రాజ్ కుమార్ 2024 డిసెంబర్లో 66000/-పాలసీ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు పాలసీ కట్టిన మూడు నెలల తర్వాత ప్రమాదంలో మరణించడం జరిగింది దీనికిగాను అతని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు 12 లక్షల 43వేల 931/- రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ రమేష్ మరియు టీపీసీసీ సభ్యులు దశ్రు నాయక్ మరియు కేసముద్రం మాజీ సర్పంచ్ హరిష్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థినికి గిన్నీస్ బుక్‌లో చోటు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 17 :** సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంతృప్తితోపాటు పలు విషయాలపట్ల పూర్తిగా అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిష్ఠాత్మక గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళల పరిరక్షణ ముఖ్యంగా ప్రాచీన కాలంనాటి వైభవాన్ని మరియు కట్టడాలను గురించి తెలుసుకోవాలని తద్వారా చరిత్రను తెలుసుకున్న వారవుతారని వారు చెప్పారు. కళలలో పాల్గొనడం ద్వారా ఆనందం కల్గుతుందని మరియు ఒత్తిడి నుండి విముక్తి కలగడంతో పాటు పని పట్ల శ్రద్ధ వహించడంతో విజయం వరిస్తుందని చెప్పారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు పాల్గొనేందుకు నిధులు కేటాయించి ఉత్సాహాన్ని నింపాలని కోరారు.నేడు చాలా మంది పలు కార్యకలాపాల నుండి ఎదురయ్యే ఒత్తిడిని అదిగమించడానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని వారు సూచిస్తు ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధానిలోని ఎ ల్ . బి . స్ట డి య ం లో నిర్వహించినటువంటి గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ పాఠశాలకు చెందినటువంటి బుక్క దీత్య, 5వ తరగతి, హైద్రాబాద్లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సుమారు 2400 మందికి పైగా కళాకారులతో కలిసి పాల్గొని ప్రతిష్ఠాత్మక గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కైవసం చేసుకోవడం చాలా చారిత్రాత్మక విజయమని మరియు చిన్నారి ఇతరులకు ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అత్యుత్తమ విజయ సాధించిన విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాదిలో ఎంత మార్పు

**మొదటి పేజీ తరువాయి...**8 మ0దికి, 10 సంవత్సరాలు ఒక్కరికీ ,5 సంవత్సరాలు ఇద్దరికి ,3 సంవత్సరాలు 9 మ0ది కి శిక్ష విధించడం జరిగింది. మహిళలు, చిన్న పిల్లల పై లైంగిక మరే ఇతర సంఘటనలు జరిగిన పోలీస్ శాక కఠినంగా వ్యవహరించడం తో పాటు నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి వారికి తగిన శిక్షలు పడే విధంగా కృషి చేశారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం...**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమని జిల్లా ఎస్పి ప్రారంబించారు. జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 ( బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించి వివిద శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూస్తునారు. పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండే పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడంతోపాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చుఅనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల: యువ పౌరుల కోసం రోడ్డు భద్రత అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునారు.

**కమ్యూనిటీ పోలీసింగ్...**

నా ఆటో సురక్షితం...

మహిళలు, సీనియర్ సిటిజన్లు మరియు పిల్లలకు ప్రయాణ భద్రతను పెంచడానికి (5000) ఆటోలను నమోదు చేయడం, డ్రైవర్/యజమాని వివరాలను సంగ్రహించడం మరియు రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ప్రత్యేకమైన క్యూఆర్-కోడెడ్ ఆటో నంబర్లను కేటాయించడం ద్వారా ఈ చొరవ ప్రారంభించబడింది.

**యువతకు క్రీడా కార్యక్రమాలు..**

జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్, సే నో టు డ్రగ్స్ అనే నేపథ్యంలో పోలీసు-యువత బంధాన్ని పెంపొందించడానికి మరియు డ్రగ్ వ్యతిరేక అవగాహనను ప్రోత్సహించడానికి జరిగింది.

**మెగా జాబ్ మేళా...**

ఒక మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించబడింది, (58) కంపెనీలను ఒకచోట చేర్చింది, ఇక్కడ (3200) యువత పాల్గొన్నారు మరియు (1107) అభ్యర్థులు ఎంపికైన తర్వాత అక్కడికక్కడే అపాయింట్‌మెంట్ లేఖలను అప్పగించారు.

**బ్లడ్ డొనేషన్ క్యాంప్..**

స్వచ్ఛంద రక్తదానం యొక్క సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటానికి, రెడ్‌క్రాస్ సొసైటీతో కలిసి ఒక శిబిరం నిర్వహించబడింది మరియు పోలీసు సిబ్బంది మరియు ఎన్జీఓ వాలంటీర్ల నుండి రక్తం (122) రక్తం సేకరించింది.

**గల్ఫ్ జాబ్ మోసాలపై అవగాహన..**

ఇమ్మిగ్రేషన్ అధికారుల సహకారంతో గల్ఫ్ మోసం, మోసాల యొక్క అన్ని ట్రావెల్ ఏజెంట్లు మరియు బాధితులకు ఒక కార్యక్రమం జరిగింది మరియు నకిలీ వీసాలు మరియు లైసెన్స్ లేని ఏజెంట్లపై అవగాహన కల్పించింది.

మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన..

అంతర్జాతీయ డ్రగ్ షధ దినోత్సవం సందర్భంగా, మాదకద్రవ్యాలకు నో చెప్పండి అనే నినాదాలతో ఎక్సైజ్ మరియు ఇతర విభాగాలతో సమన్వయంతో ఒక ఫుట్ ర్యాలీ జరిగింది మరియు యాంటీ-డ్రగ్ కమిటీలు (ఎడిసి) ఏర్పడటం ద్వారా, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు మరియు యువత విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం యొక్క చెడు ప్రభావాలపై సున్నితత్వం పొందారు.

గంజాయి స్వాధీనం.. మొత్తం (106.63) కేజీల (43) కేసుల నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

**యాంటీ ర్యాగింగ్ పై అవగాహన....**

విద్యా సంస్థలలో సురక్షితమైన మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని ప్రోత్సహించడానికి, రాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం జరిగింది, విద్యార్థులను రాగింగ్ వ్యతిరేక చట్టాలు మరియు విధానాలపై సున్నితంగా చేస్తుంది.

**సంచలనాత్మక కేసులు...**

(02) సంవత్సరాల బాలుడు, మెట్‌పల్లి పట్టణంలో తెలియని వ్యక్తులు 13.08.2024 న కిడ్నాప్ చేసాడు, క్రైమ్ నెం .336/2024, యు/సెక్షన్ 137 (2) మెట్‌పల్లి పిఎస్ లో నమోదైన కేసులో నిందితులను నేరం చేసిన 16 గంటలలోపు పట్టుకున్నారు. (4) ప్రత్యేక బృందాలతో కిడ్నాప్ చేసిన బాలుడిని రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు, పోలీసులు చేసిన ప్రయత్నాలు మరియు పోలీసుల శీఘ్ర ప్రతిస్పందన తల్లిదండ్రులు, డిపార్టుమెంటుకు ఉపశమనం కలిగించింది. బీర్‌పూర్‌లో సంచలనాన్ని సృష్టించిన డాకోయిట్ కేసును జగిత్యాల జిల్లా పోలీసులు విజయవంతంగా చేధించారు.నిందితుల వద్ద నుండి 10 తులాల బంగారం, ఆరు మొబైల్ ఫోన్లు, రెండు మోటారు చక్రాలు మరియు రెండు టాయ్ పిస్టల్‌లను 4 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్నారు.

**అసాంఘిక, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు....**

రాత్రి సమయాల్లో ప్రత్యేక బృందాలతో విజిబుల్ పోలిసింగ్....

ప్రజలు రాత్రివేళల్లో భయంతో కాకుండా భద్రతతో జీవించగలిగేలా మన వ్యవస్థ పని చేయాలని ఉదేశ్యం తో శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాత్రి సమయాల్లో కూడా ప్రత్యేక బృందాలతో విజిబుల్ పోలిసింగ్ ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను, నియంత్రించడంతో పాటు రాత్రి సమయాలో కూడా విజిబుల్ పోలిసింగ్ కనబరుస్తూ ప్రజలకు భద్రతా భావం కలిగించే విధంగా, దొంగతనల నివారణ, ప్రజల భద్రత, కోసం ప్రతి రోజు నిర్వహించే పెట్రోలింగ్ తో పాటు అదనంగా ప్రతి సర్కిల్ పరిధిలో ఆరుగురు క్యూఆర్టీ సిబ్బందితో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా వరకు దొంగతనాలు నివారించారు. జిల్లా వ్యాప్తంగా ముక్యంగా వాణిజ్య ప్రాంతాలు, బ్యాంకులు, ఏటీఎంల వద్ద గస్తీని కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై నిఘా ఉంచుతూ అవసరమైతే వారిని చెక్ చేసి పూర్తి వివరాలు నమోదు చేస్తున్నారు.

# పల్లె పోరుకు యువత సిద్ధం....!

**-పోటీకి కార్యాచరణ రూపొందించుకుంటున్న నాయకులు**
**-సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి ముందుకు**
**-రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, సహకారసంఘం ఎన్నికల్లో పోటీకి యువత సన్నద్ధం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (17) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ను త్వరలో నే నిర్వహిస్తామని ప్రకటిచటం తో పల్లెలో యువత అసక్తిగా పోరుకు సిద్దమవుతున్నరు.కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి,భారతియ జనత పార్టీ, తెలంగాణ జనసమితి,సిపిఐ, సిపిఎం, ఎంఐఎం తదితర పార్టీ లకు చెందిన నాయకుల అండ దండలతో యువకులు తమకు ఉన్న పరిదిలో పలు సంక్షేమ, సేవ కార్యక్రమలను చేస్తు ప్రజలకు దగ్గరవుతున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, డబ్బ, వర్షకోండ, అమ్మకపెట్, ఎర్రపుర్, ఇబ్రహింపట్నం ,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో 31500 మంది ఓటుహక్కు కలిగిఉన్నారు. ఎంపిటిసి-12, జడ్పీటీసీ-1, సర్పంచ్ 17 లు,సహకారసంఘ చైర్మన్ -3 లు ఉన్నాయి. ఈమేరకు ఎన్నికల సమయం దగ్గర పడుతుండటం, ఎలక్షన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచనలతో, ఎలక్షన్లు తొందరలోనే జరుగుతాయని ఊహాగానాలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇబ్రహింపట్నం మండల యువత సన్నద్ధమైంది. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ,సింగిల్ విండో ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు.

**పోటీకి సిద్ధం అవుతున్న యువత....**

రానున్న ఎంపిటిసి ,జడ్పీటీసీ, సర్పంచ్,సహకారసంఘం ఎన్నికల్లో ఎలాగైనా పోటీ చేసి,విజయం సాధించి గ్రామాల్లో,మండలంలో పట్టు సాధిం చాలని పలువురు ఎంతో ఆసక్తిగా ఉన్నారు.సామాజిక సేవా కార్యక్రమాల తో గత సవత్సరం నుంచే గ్రామాల్లో రాజకీయం కోనంలో తమ కార్యచరణ ప్రారంభించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలనే దిశగా పవులు కాదుపుతున్నారు.పదేండ్లు ప్రతిపక్షంలో ఉండి అధికార పక్షంపై కొట్లాడినం,ప్రజల సంక్షేమమే ధ్యేయం గా పని చేసినం,ఈసారి ఎలాగైనా పోటీ చేసి విజయం సాధించాలనే పట్టుద లతో ఉన్నాం, రాబోయే ఎన్నికల్లో సీనియర్ల సలహాలు సూచనలతో పోటీ లో విజయం సాధించేందుకు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు.రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల్లో తమకు సహకరించాలని సీనియర్ నాయకుల ను ప్రాధేయ పడుతున్నారు. ఇన్నేళ్ళు తాము మీకు సహకరించామనీ, వచ్చే ఎన్నికల్లో తమకు సహకరించాలని, తమ గెలుపుకు కృషి చేయాలని, తమకే ఎంపీటీసి, సింగిల్ విండో, జడ్పిటిసి టికెట్లు కేటాయించేందుకు.పుర్తి సహకారాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. పలు పార్టీలకు చెందిన తమ తమ పార్టీల అధినేతలతో టచ్‌లో ఉంటు, తాము చేస్తున్న కార్యక్రమాలకు నియోజకవర్గ నాయకులను పిలుస్తూ ముందుకు వెళుతున్నారు.

**పార్టీలకతీతంగా పోరుకు...**

గ్రామలలో యువకులు, ప్రజలు పార్టీ లకు సంబంధం లేకుండా తమ కార్యక్రమాలు చేస్తున్నారు.ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు పోటీ చేసేందుకు అసక్తి చూపిస్తున్నారు.ప్రజల సహరంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్, సహకారసంఘం తదితర ఎన్నికలలో పోటి చెసెందుకు సిద్దంగా ఉండి. తమకు కావలసిన ఎన్నికల ఖర్చును సైతం ఇప్పటికే సిద్ధం చేసుకునే పనిలోఉన్నారు.

**స్దానిక ఎన్నికలలో యువతకు అవకాశం ఇవ్వాలి**

**పుస్తెం మహేంధర్ ( ఇబ్రహింపట్నం)**



ఇబ్రహింపట్నం మండలం లో గతం లో సీనియర్ నాయకుల గెలుపుకు కృషి చేశాం,ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువతకు అవకాశం ఇచ్చి గెలుపుకు కృషి చేయాలి, ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నా వారికీ అవకాశం కల్పించి ప్రోత్సాహం ఇవ్వాలి.

**సమిష్టి సహకారం తో ఎన్నికల లో ముందుకు**

**కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి (అమ్మకపెట్)**



ఎన్నికల్లో ఎలాగైనా గేలవాలనే పట్టుదలతో అధికార పార్టీకి చెందిన ఆశావహుల సంఖ్య పెరిగింది. సీనియర్ నాయకుల ఎత్తులను దాటుకొని యువకులు రాబోయే ఎన్నికల్లో పోటీ చేసెందుకు ముందుకు వస్తున్నరు.సమిష్టి సహకారం తో ముందుకు సాగుతాం.

**ఎన్నికలు ఎవైన గెలుపు కోసం కష్టపడుతాం**

**గోఫిడి లక్పతిరెడ్డి (తిమ్మపుర్)**

ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంతో ఆశగా, ఆస క్తితో ఉన్నావారి గెలుపు కోసం ఈ సారి పోటీ చేసి విజయం సాధించేల కృషి చేసి, గ్రామన్ని మరింత అభివృద్ధి చేసేందు కు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం ,సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో ముందుకు సాగుతాం.



# విద్యహక్కు చట్టాన్ని పక్కగా అమలు చేయాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 17 :** విద్య హక్కు చట్టని పక్కగా అమలు చేసే అంశమై ఉన్నంత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సిపిఎం జగిత్యాల జిల్లా కమిటీ సభ్యుడు జి.తిరుపతినాయక్ అన్నారు.కార్పొరేటు ప్రైవేట్ స్కూల్లో పేద విద్యార్థులకు ఉచితంగా 25శాతం సీట్లు ఇవ్వాల న్నారు.మంగళవారం రోజున కోరుట్ల పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడంలో జగిత్యాల జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.తిరుపతి నాయక్



విమర్శించారు. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల లోపు వయస్సు పేద పిల్లలకు ప్రైవేటు మరియు కార్పొరేట్ స్కూల్లో 25శాతం సీట్లు ఉచితంగా కేటాయించాల్సి ఉందన్నారు. కానీ ఈ విషయాన్ని యజమానులు పట్టించు కోవడం లేదన్నారు.విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేసిన అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఫీజులు విపరీతంగా పెంచి. విద్యార్థుల తల్లి తండ్రుల పై మోయలేని భారం వేస్తున్నారు అన్నారు. జిల్లా విద్యాధికారి తక్షణమే స్పందించాల న్నారు.ప్రైవేట్ పాఠశాల యజమానుల తో మాట్లాడి ఉచితంగా 25శాతం సీట్లను ఇప్పించాలన్నారు. రకరకాల దోపిడీ చేస్తున్నారని, పుస్తకాలు ,యూనిఫామ్, బూట్లు, ఇలా అన్నిటిని పాఠశాలల్లోని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు తల్లి తండ్రుల మీద భారం పడకుండా తగిన నియంత్రం చర్యలు చేపట్టాలన్నారు లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి యెల్ల పోశయ్య,కుంచం శంకర్, అశోక్, లింగంపల్లి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడ ప్రవేశాలకు అవకాశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (17) :** ఇబ్రహీంపట్నం మండల స్థాయి ఎంపిక పోటీలు 19 ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం పాఠశాల ఆవరణలో 4వ తరగతి తెలంగాణ క్రిడ ప్రవేశలకు అవకాశంప్రవేశాల కొరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడతాయని ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు మంగళవారం పెర్కొన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆన్లైన్ దరఖాస్తు చేయని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 18-6-25 సాయంత్రం 5 గంటల లోపు ఈ నంబర్లకు సంప్రదించగలరు రాజు పిడి 9441183035, రవి పిడి 9490683248లకు పోన్ చెయ్యలన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు



**చురకలు విలేకరి ఎండపల్లి జూన్ 17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టపకంగా చెప్పట్టిన ఇందిరమ్మ ఇళ్లు పంపిణీలో భాగంగా మంగళవారం రోజున సంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు ఎండపల్లి మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలో పేదోడి సొంత ఇంటి కల నిజం చేయాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్లు కు అర్హులైన 28 మంది లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీఓ యు.నరేష్ కుమార్ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు...ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ...తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు..ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది..ఈ రోజు గ్రామాగ్రామనా ప్రతి పేదవాడి స్వంత ఇంటి కల నెరవేరాబోతుంది..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ,ఎస్సి ఎస్టీ,మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమం లో ఎంపీఓ శ్రీనివాస్,గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అభి,సత్యనారాయణ రావు,తోడేటి బాలింగ్ గౌడ్,మంతెన నర్సయ్య,లక్ష్మణ్,దేవి రవీందర్,అందుర్తి గంగాధర్,శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల రక్తదానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 17 :** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పాటై 70 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గల యావర్ రోడ్డులోని ఎస్బీఐ బ్రాంచులో 20 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ గీతిక, ఆర్ఎం శ్రీపతి, వేణు, బ్యాంకు మేనేజర్ మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 17 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మెట్ పల్లి పట్టణంలోని 25వ వార్డులో ప్రజలకు తడి, పొడి చెత్త పై కమిషనర్ టి.మోహన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి నుండి వెలువడే చెత్తను తడి, పోడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచిం చారు. ప్రజలు ప్లాస్టిక్ నివారణలో భాగస్వామ్యులై ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్ బ్యాగులు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్ పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, టిఎంసి శివ, అనిల్, నరేష్, అశోక్, ఆర్పిలు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జన్ (17) :** అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చేయమని, ముఖ్యమంత్రి సహాయ పేద ప్రజలకు అండగా నిలుస్తుదని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు రావు అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండలంలోని వర్షకోండ గ్రామలలోని రైతువేదికలలో ముఖ్యమంత్రి సహయ నిథి ధ్వార మంజూరు అయిన చెక్కుల ను లబ్దిదారులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఆనా రోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందన్నారు.కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా అందజే యడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంద న్నారు.గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. 30 మంది లబ్ధిదారులకు రుపాయలు 10లక్షల 37వేల 500 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేంధర్,తెజెసా కోరుట్ల ఇంచార్జి కంతి మెహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్, కాశీరెడ్డీ బస్కార్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి,పెంట లింబద్రి, సింగని మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (17) :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తోపారపు జ్యోతి, తోపారపు రాధల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగ వారి ఇండ్లు కు భుమి పుజా కార్యక్రమంలో లో నర్సింగరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధి దారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని,ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమం త్వరితగతిన చేపట్టి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియాన్ని పంపిణీ చేపట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ద్వారా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నా రన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుచించారు.అనతరం పలువురు లబ్ధిదా రులు నర్సింగరావు శాలువాతో సన్మా నించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిది

**-పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ జువ్వాడి నర్సింగరావు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 17 :** ముఖ్యమంత్రి సహాయ అనేది పేద మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిదని పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన 14 లక్షల 4 వేల రూపాయల విలువ గల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైన వైద్య ఖర్చులను ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా అందజే యడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుం దన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి



కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన తన వద్దకు నేరుగా వచ్చి సమస్య చెప్పుకుంటే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి మెట్పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ నాయకులు నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 17 :** ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందుతుందని మెట్పల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వెంకయ్య అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలో మెట్పల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' ద్వారా డిగ్రీ ప్రవేశాలు పొందాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అర్హత, అనుభవంగా కలిగిన అధ్యాపకులు విద్యార్థులకు బోధిస్తారని, ప్రభుత్వం కళాశాలలో మౌళిక వసతులను కల్పిస్తుందని, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్పల్లి తదితర జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు మెట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పోందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తొంటి దేవన్న, అధ్యాపకులు రాజేందర్, మనోజ్కుమార్, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అంగన్వాడీల్లో చేర్పించాలి



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 17 :** రెండున్నరేళ్లు పూర్తి అయిన చిన్నారులకు అంగన్వాడీల్లో చేర్పించాలని మల్యాల సిడిపివో అర్వింద అన్నారు. మంగళవారం కొడిమ్యాల మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా సిడిపివో అర్వింద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ప్రీస్కూళ్లుగా మార్చిందని, రెండున్నరేళ్లు పూర్తి అయిన చిన్నారులకు అంగన్వాడీ ల్లో చేర్పించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, సూపర్వైజర్ ఉమ, సిబ్బంది లహరి, భార్గవిరామ్, నవనీత, రాజమణి, సుశీల, పుష్ప, మౌనిక, కనుకమ్మ, రాజశ్రీ, ఆశాకార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 17 :** అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ తెలిపారు. మంగళవారం మండలం లోని నక్కలపెట్ గ్రామంలో అర్హులైన ఉండి ఇందిరమ్మ ఇళ్ళు రాని వారి నుండి దరఖాస్తు లు స్వీకరించారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్ళు రాని వారు ఆందోళన చేయగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశం తో మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి లబ్దిదారుల నుండి దరఖాస్తు లు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మధుసూదన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారిగా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల వారిగా ఇల్లు కేటాయించిన విదంగా మంజూరు చేశామని అర్హులైన వారందరికీ అందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.ఇంచార్జ్ తహశీల్దార్ సుమన్,ఎంపిడిఓ రవీందర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,మార్కెట్ ఉపాధ్యక్షుడు సంగా నర్సింహులు,నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 17 :** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో 34 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను పంపిణీ చేసారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేష్ ,కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాందేని మొగిలి,కమలాకర్,దేవరం,డేవిడ్,గంగరాజు ,శ్రీకాంత్ ,వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రాచర్ల గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శరవేగంగా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి ఈ సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. దొమ్మాటి నర్సయ్య మాట్లాడు తూ పైలెట్ ప్రాజెక్టు కింద గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి దశ కింద 184 ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు వీటిలో 105 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ లెవెల్ నుండి స్లాబ్ వరకు నిర్మాణాలు



అవుతున్నాయని అన్నారు ఇప్పటికే 22 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బేస్మెంట్ లేవల్ లో లక్ష రూపాయల చొప్పున డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం జరిగిందన్నారు వారం రోజుల క్రితం హౌసింగ్ పీడీ ఏఈ చైతన్యతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో లబ్ధిదారులను ముఖాముఖి మాట్లాడించడం జరిగిందన్నారు చిన్న గ్రామమైనప్పటికీ సంతోషకరమైన వాతావరణం గుండారం గ్రామంలో నెలకొంది అన్నారు ప్రారంభం కానీత ఇండ్ల నిర్మాణాలు కూడా ఒక గుత్తేదారుకు మాట్లాడి ఐదు లక్షల రూపాయల వ్యయం లోనే ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులను ఒప్పించినట్లు మాజీ ఎంపీటీసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయిన సూడిద రాజేందర్ సిద్ధం చేసినట్టు. తెలిపారు ఇండ్లు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ వ్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్ మండే శ్రీనివాస్ నాయకులు రాజు నాయక్ శ్రీనివాస్ రాథోడ్ జజ్జరి దేవేందర్ పాల్గొన్నారు.

# యోగా చేయండి.... ఆరోగ్యంగా ఉండండి...

**-జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 17 :** యోగా చేయండి ఆరోగ్యంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్నకుమారి అన్నారు. మంగళవారం సమగ్ర పెద్దపల్లి జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ఆవరణలో అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద విభాగం ద్వారా నిర్వహించడం జరిగింది అని జిల్లా



వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వలన అసంక్రామిక వ్యాధులు అయిన రక్తపోటు, మధుమేహం మరియు ఒబేసిటీ లాంటి వ్యాధులు వస్తున్నాయి అని అన్నారు. కావున జీవన శైలిని మార్చుకొని, ప్రతిదినం కొంత సమయాన్ని వెచ్చించి యోగ చేయాలని అని అన్నారు. యోగ వలన శరీర అవయవాలు స్ట్రెచ్ కావడం జరిగి, శారీరక శ్రమ కలుగుతుంది మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది అని అన్నారు. అందుకే రోజు యోగను దిన చర్య లో భాగం చేసుకోవాలి అని అన్నారు. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం వృద్ధి చెందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ మరియు జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ అరుణ, డి.పి. ఎం. ఓ. విద్యా సాగర్, ఆయుష్ వైద్యులు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతిలో రైతుల సమస్యలు తీరుతాయి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేటజూన్ 17 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో మంగళ వారంతో భూభారతి రెవెన్యూ సదస్సులు ముగియడంతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు మంగళ వారంతో ముగిశాయని అన్నారు గుండారం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న భూభారతి సదస్సును పరిశీలించారు రైతులు ఇప్పటికే పలు సమస్యలను అధికారుల కు ఫిర్యాదుల రూపంలో తీసుకురావడం జరిగింది న్నారు గత పది సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలు ఈ భూభారతిలో పరిష్కారం దొరికినట్లు అధికారులు చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే ఎంతో మంది రైతులుధరణి విషయంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ మీసేవ కేంద్రాల చుట్టూ స్లాట్ బుకింగ్ కోసం తిరగడం జరిగిందని అలాంటి బాధలు ఇక ఉండవన్నారు రిజిస్ట్రేషన్లు కూడా సులభతరమైన పద్ధతిలో చేస్తారని అన్నారు.ప్రత్యేకంగా భూమికి భూ ఆధార్ నెంబర్ రావడం జరుగుతుందనికొలతలతో మ్యాపు కూడా ప్రతి వ్యక్తి భూమికి చూపెట్టడం జరుగుతుందన్నారు ఎక్కడ భూమిలో ఇంచు భూమి కూడా ఎవరు ఆక్రమించడానికి వీలు లేకుండా ఈ భూభారతి చట్టాన్ని తయారు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ డైరెక్టర్లు సూడిదీ రాజేందర్,మెండే శ్రీనివాస్ యాదవ్ నాయకులు బానోత్ రాజు నాయక్, జజ్జరి దేవేందర్ పాల్గొన్నారు.

## వన్‌పల్లి గ్రామస్థుడు
## దాసరి పోశయ్యకు ప్రమాదం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** వీర్నపల్లి మండలం వన్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి పోచయ్య ప్రమాదానికి గురి అయ్యాడు.సిరిసిల్ల బస్టాండ్‌లోసోమవారం వన్‌పల్లి బస్సు ఎక్కడానికి ప్రయత్ని స్తుండగా బస్సును డ్రైవర్ నిర్లక్ష్యంగా ముందుకు నడిపాడు .ఈ క్రమంలో టిఎస్ఆర్ టిసి బస్సు పుట్ బోర్డు నుండి జారీ రోడ్డుపై పడ్డాడు, ఈ సంఘటనలో ఆయన ఎడమ కాళీ చర్మం మోకాలి చిప్ప నుండి కిందికి పాదాల వరకు ఊడి పోయింది కాలి ఏముకలు భయటకు కనిపించాయి,తీవ్ర రక్తస్రావమై, అయన తీవ్ర అవస్తతో కన్నీటి పర్యంతమ య్యాడు.పోచయ్య కడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడైనందున డ్రైవర్ కండక్టర్ బాధ్యత వహించి మానవత దృక్పదంతో ఆయనకు మెరుగైన వైద్య అందేలా చూడాలని వన్నల్లి గర్జనపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రయాణికులు అరవడంతో ఆ అరుపులు విని డ్రైవరు, కండక్టర్ బస్సును నిలిపి



వేశారు లేకుంటే పోచయ్య బస్సు వెనుకాల టైర్ల కింద పడి మరణించి ఉండేవాడని ప్రయాణికులు తెలిపారు. తామందరం ఆ సంఘటనను చూసి ఊపిరి పీల్చుకున్నామని ప్రయాణికులు తెలిపారు.వన్పల్లి గర్జనపల్లి గ్రామాలకు చెందిన ప్రయాణికులు పోచయ్యను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించ గా డాక్టర్లు ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు.

## దశాబ్దాల కృషికి 'పద్మశ్రీ' గౌరవం

**-మంద కృష్ణ మాదిగకు పెర్క శ్యామ్ సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 17 :** భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సంస్కర్త,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు,నిరంతర పోరాటానికి ప్రతీకఅని,సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం,దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని,పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి,త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పెర్క శ్యామ్ పునరుద్ఘాటించారు.ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగ కు మాత్రమే కాదని,దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.

## పెండింగ్ బిల్లులు ఇప్పించి మాజీ సర్పంచ్‌లను ఆదుకోండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సిసి రోడ్లు,మురికి కాలువలు వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు ఇప్పించాలని మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ను తిమ్మాపురం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ గుప్తా కలిసి విన్నవించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ మాజీ సర్పంచ్‌లతో భలవంతంగా అభివృద్ధి పనులు చేయించి బిల్లులు తొందరగా తొందరగా ఇప్పిస్తానని చెప్పి పనులు పూర్తి చేయించినప్పటికి బిల్లుల విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ చేతులెత్తేశాడని ఆయన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు వివరించారు. ఇందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారని రవీందర్ గుప్తా తెలిపారు.అక్కడ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లలో అక్షరాభ్యాసం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ అంగన్వాడి సెంటర్ లలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు మంగళ వారం నిర్వహించారు.ఈ అక్షరాభ్యాసం కోసం పిల్లలకు పలకలు బలపాలు అల్మాస్పూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల జ్యోతి సురేష్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 17 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందించగా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేపట్టారు. మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమిపూజలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టామని, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, అంజి రెడ్డి, 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్, అబుల్ ఖయ్యుమ్, శంకర్, మహేంధర్, రాజగోపాల్, అలీం, ఖలీం తదితరులు పాల్గొన్నారు.


## అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 17 :** రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004లో పదవి విరమణ పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దివంగత కాసం మురళి జ్ఞాపకార్థం కుమారుడు సికింద్రాబాద్ ప్యారడైజ్ లయన్స్ క్లబ్ సభ్యులు కాసం శ్రీనివాస్ మంగళవారం కంప్యూటర్, ప్రింటర్ ను వితరణ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను డిజిటల్ విద్య ను ప్రోత్సహించేందుకు కంప్యూటర్, ప్రింటర్ ను అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పారడైజ్ అధ్యక్షులు గణేష్, సభ్యులు చంద్రమోహన్, కమలాకర్,మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్,ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాయులు రాజేందర్, రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బహరేన్‌లో తొమ్మిది మంది అరెస్టు

**-సహాయం కోసం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన కుటుంబం సభ్యులు**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** బహరేన్‌లోని ఆల్ మోయ్యాద్ కంపెనిలో డ్రైవర్లు గా పని చేస్తున్న తొమ్మిది మంది తెలంగాణ వాసులను ఇందనం దుర్వినియోగం కేసులో ఇటీవల అరెస్టు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన డ్రైవర్ బొమ్మిడి సుదర్శన్ తో పాటు మరో ఎనిమిది మంది ఈకేసులో ఈనెల 4న అరెస్ట్ అయ్యారని, వారికి న్యాయ సహాయం అందించాలని ఆయన కుమారుడు నితిన్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని ప్రవాసీ ప్రజావాణి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. ఎన్నారై అడ్వయిజరీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిల్ల రవి గౌడ్, నంగి దేవేందర్ రెడ్డి తోపాటు బొజ్జ అమరేందర్ రెడ్డి లను కలిసిన నితిన్ తన తండ్రిని, మరో ఎనిమిది మందిని బహరేన్ జైలు నుంచి విడిపించాలని కోరారు.

## నిజాయితీ చాటిన ఆటో డ్రైవర్



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 17 :** ధర్మపురిలో ఓ ఆటోడ్రైవర్ నిజాయితీ చాటుకున్నాడు. పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ నూగురి నగేశ్ కు మంగళవారం బస్టాండ్ సమీపంలో సుమారు తులం బంగారు గొలుసు దొరకింది తనకు దొరికిన గొలుసు ను నేరుగా వెళ్లి పోలీసు స్టేషన్ లో అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. పోలీసులు గొలుసు ధర్మపురి కి చెందిన ఫోటో స్టూడియో కిషన్ కు చెందినదిగా గుర్తించారు. ధర్మపురి సీఐ రామ్ నర్సింహరెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్ సమక్షంలో బాధితుడు కిషన్ కు అందజేశాడు. నగేశ్ నిజాయితీని సీఐ, ఎస్ఐ శాలువాతో సన్మానించి అభినందించారు.

## తహసిల్దార్‌ను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 17 :** ఇటీవలే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కృష్ణ చైతన్యను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య,మాజీ ఎంపిటిసి గోపాల్,రాజనర్సయ్య,ముత్తయ్య పాల్గొన్నారు.

## రెండున్నరేళ్ళు దాటితే పిల్లలను అంగన్వాడికి పంపాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 17 :** రెండున్నరేళ్ళ నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్ వాడి స్కూల్ కు పంపించాలని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని బాలాజీ రోడ్ అంగన్ వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడిలో అందించే ఆటపాటలతో కూడిన విద్య ప్రాముఖ్యత, వారి పోషకస్థితిని అంచనా వేయడం, రోజు వారిగా టైమ్ పూకారం, విద్యాబోధన చేస్తున్నామని పేర్కొన్నారు. మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అభివృద్ధి, బ్లాక్స్ ఫజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య భోధన అందిస్తున్నామన్నారు. అంగన్ వాడిలో చేరిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని సూపర్ వైజర్ అలవాల భారతి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ ఇమ్రాన, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల వైద్యసేవలకు మంత్రికి వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 17 :** వయో వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి దామోదర రాజ నర్సింహకు వినతిపత్రం అందించామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ,ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వయోధికులకి ప్రత్యేక చికిత్స వార్డులు ఏర్పాటు చేసి ఉచిత వైద్యసేవలు అందించాలని,ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్,సర్జరీ,నేత్ర,చెవి,ముక్కు,దంత, గొంతు,మానసిక,నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా ఉచిత వైద్య చికిత్సలు అందించాలని మంత్రిని కోరామన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,రాష్ట్ర ,జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన న్యాయవాదులు



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 17 :** జగిత్యాల జిల్లా జడ్జి సి. రత్న పద్మావతి ని కోరుట్ల బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ జిల్లా జడ్జి ని కోరుట్ల పెద్దగుండు వద్ద నూతనంగా నిర్మిస్తున్న కోరుట్ల కోర్టు శాశ్వత భవన నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించాలని ఆహ్వానించగా జిల్లా జడ్జి త్వరలోనే కోర్టు భవన నిర్మాణ పనుల పరిశీలనకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల కోర్టు స్టాఫ్ కొరత, కోర్టు హాల్లో న్యాయవాదులకు కావలసిన సౌకర్యాలు ఇతర సమస్యల గురించి వినతిపత్రం అందించగా జిల్లా జడ్జి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదాశివరాజులు పాల్గొన్నారు.

## పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 17 :** మండలంలోని చౌలమద్ది గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది తుల రాజేందర్ కుమార్ పిల్లలకు ఉచితంగా పుస్తకాలు,పెన్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యని అభ్యసిస్తు ఉన్నతమైన స్థాయిలో ఎదగాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్,అంగన్వాడీ సూపర్వైజర్ షమ్మీ సుల్తానా,కార్యదర్శి రవి,యువత వినయ్, శ్రీను ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# బూత్ లెవల్‌లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**-స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి**
**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జి సుగుణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** రానున్న రోజుల్లో మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ రెడ్డి అన్నారు.మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా ఆదేశాల మెరకు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా శాఖ సమీక్ష సమావేశానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మహిళా కాంగ్రెస్ పనితీరును అడిగి తెలుసుకొని,నివేదికను పరిశీలించారు.ఈ సందర్బంగా సుగుణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింద న్నారు.ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం తో పాటుగా, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలని సూచించారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జీ సుగుణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుమలత,జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభరాణి,గోపి మాధవి,అల్లాల సరిత,సరళ ,పిప్పరి అనిత,మమత, సిరికొండ పద్మ, అచ్చ లావణ్య, చిట్ల లత సులోచన , మ్యాదరి లక్ష్మి, కొండ్రా విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నరఏళ్ళు దాటితే అంగన్వాడీకీ పంపాలి

**-ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవితా రాణి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 17 :** రెండన్నర ఏళ్ల నుండి 5 ఏళ్ల పిల్లలు అంగన్వాడీ స్కూల్ కు పంపించాలని ఐ సీ డీ ఎస్ సూపర్ వైజర్ కే. కవితా రాణి అన్నారు.అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్యంలో ప్రీ స్కూల్ విద్య ప్రాముఖ్యత గురించి సూపర్ వైజర్ కవితారాణి వివరించారు.ఈ సందర్బంగా కవితరాణి మాట్లుడుతూ అంగన్వాడీ లో అందించే ఆటపాటలతో కూడిన విద్యా ప్రాముఖ్యత,వారి పోషకస్థితిని అంచనా వేయడం,రోజు వారిగా టైమ్ పూకారం, విద్య బాధన చేయడం జరుగుతుందన్నారు.మంచి అలవాట్లు సృజనాత్మకత, బాషా అబివృద్ధి,బ్లాక్స్ ఫజిల్స్, నాటకీకరణ వంటి కార్నర్స్ ద్వారా వారిలో ఉన్న మేధాభివృద్ధికి కృషి చేస్తూ విద్య భోధన జరుగుతుందన్నారు.ఈ కృక్రమంలో కొత్తగా అంగన్వాడీలో చేరిన పిల్లలకి సామూహిక అక్షరాభ్యం చేయించడం జరిగిందని కవితరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష,అంగన్వాడి టీచర్లు అరుణ, మధవి,ఆశా వర్కర్లు, తల్లులు,గర్భిణీలు, బాలింతలు, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 17 :** జిల్లాలలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధికంగా నిధులు మంజూరు చేస్తూ గ్రామాల అభివృద్ధి చేస్తుందని బీజేపీ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి తెలిపారు.ఎల్లారెడ్డి పేటలో రేణుకా ఎల్లమ్మ గుడి ప్రాంగణం లో,మాదిగ సామాజిక వర్గం కు చెందిన శ్మశాన వాటికలో కరీంనగర్ ఎం పి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన నిధులతో రెండు బోరు బావుల త్రవ్వకాలను రెడ్డ బోయిన గోపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు అనేవి ఎన్నికల వరకే అని తమ పార్టీ భావిస్తుందని, గ్రామాల అభివృద్ధికే బీజేపీ పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సి సి రోడ్ల నిర్మాణాలు చేపట్టామని అన్నారు.ఎల్లారెడ్డి పేటలోని రెడ్డి సంఘానికి ఇప్పటికే 10 లక్షల నిధులు విడుదల చేసినట్లు,గౌడ సంఘంకు 3 లక్షల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు రేపాక రామ చంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి,సందుపట్ల లక్ష్మారెడ్డి,మద్దుల బంగార్రెడ్డి, నంది నరేష్,రాజిరెడ్డి,సంజీవరెడ్డి, బాల సాయి కుమార్, బాలకృష్ణా గౌడ్, దయాకర్,రాంరెడ్డి,దేవదాన్,కిరణ్ నాయక్,సాయిచరణ్,శ్రీకాంత్,నవీన్ లతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు,గౌడ్ సంగం నాయకులు, దళిత కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17:** డీఎంహెచ్ఓ,డిటిసిఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ -టీబి అలర్ట్ ఇండియా వారి సహకారం తో వీణవంక పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మంగళవారం మండలం పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక పి హెచ్ సి మెడికల్ ఆపిసర్ డాక్టర్ వరుణ,రోసోర్స్ పర్సన్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ సురేందర్,టియుఎస్ టివిస్ దేవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబిని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని మంచి ఆహారం తీసొకొవాలని వ్యాధి నివారణలో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇస్తున్నామన్నారు,శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది. జిల్లా క్షయ నివారణ విభాగం, జెనరల్ హెల్త్ సిబ్బంది, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సమన్వయంతో ఈ టీబి ఛాంపియన్ /కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాలతో టీబి వ్యాధిపైన అవగాహన కల్పిస్తామన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17:** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో తెల్లవారుజామున మానేరు వాగు నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్ 02 యు బి5042 నెంబరు గల ట్రాక్టర్ను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

## పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవం



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూన్ 17 :** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీరామ సాయి , శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికో త్సవ వేడుకలు బుధవారం రోజున ఉదయం 10గంటలకు ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అభిషేకం , హెూమ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వార్షికోత్సవ మహోత్సవ వేడుక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## నూతన తహసీల్దార్ రజితను సన్మానించిన నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17:** రెవిన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా, వీణవంక నూతన తహశీల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా మంగళ వారం బొంతుపల్లి గ్రామానికి విచ్చేసిన తహసీల్దార్ రజిత ని శాలువాతో సన్మానించిన మాజీ సర్పంచ్ జునూతుల జనార్దన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి, నల్లగొని రమేష్,బావు రాయమల్లు , శివ తదితరులు ఉన్నారు.

## భూ భారతితో సమస్యలు పరిష్కారం.

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 17.** భూ భారత్ తోనే భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని రొంపి కుంట గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. ఇందులో మొత్తం 40 దరఖాస్తులు అందాయి. అలాగే రొంపి కుంట గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా సరిహద్దులు నిర్ణయించాలని భూ కబ్జా దారులు ఆక్రమించుకోకముందే సరిహద్దులు నిర్ణయించి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నరేందర్ గౌడ్ కోల నరసయ్య గౌడ్ భద్రపు శంకర్ కమ్మ గోని మల్లయ్య చొప్పరి గట్టయ్య కమ్మగొని సత్యం మాజీ ఎంపీటీసీ కటకం నారాయణ తదితరులు తహసిల్దార్ వాసంతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ప్రతి ఒక్క భూ సమస్యదారుడికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, జూనియర్ అసిస్టెంట్ గోస్కుల రజిత, శ్రీనివాస్, రంజిత్, రాజేందర్, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, కట్ట కుమార్ ధరణి ఆపరేటర్ ప్రదీప్, మీసేవ ఆపరేటర్ తోట రమేష్ తో పాటు రైతులు భూ సమస్యదారులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన సేవలు అందించాలి




**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 17 :** పోలీసులు సమర్థవంతమైన సేవలు అందించాలని, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో ఘనసత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా, షీ టీమ్స్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నిరు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పి వెంట ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

### రైతుల ఖాతాల్లో రూ. 43 కోట్ల

# రైతు భరోసా నిధులు జమ



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూన్ 17 :** జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కూమార్ఝా వెల్లడించారు. జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు.ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధిలో అధికారులదే కీలక పాత్ర



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ భూపాలపల్లి జూన్ 17.:** జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన ఇందిర ఇల్లు అర్హులైన నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనారులను గుర్తించి తొలగించాలని అన్నారు. తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాంటిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే లు చెప్పినా పైరవీలకు అవకాశం లేకుండా నిరూపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు ప్రజల నుండి వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న చౌక దుకాణాలు భర్తీ చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన పాఠశాల పునః ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 17:** మూతపడిన పాఠశాల పునః ప్రారంభం మంగళవారం మండల విద్యాధికారి శోభారాణి వీణవంక మండలంలోనీ గత సంవత్సరం మూతపడిన ఎంపియుపిఎస్ దేశాయిపల్లి పాఠశాలను మంగళవారం పునః ప్రారంభించారు . ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం నాణ్యమైనటువంటి విద్యను అందిస్తున్నారు కాబట్టి తల్లిదండ్రులందరూ కూడా విద్యార్థులను తో పాఠశాలలోకి పంపించగలరని కోరారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్ చారి, మాజీ సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు జ్యోతి గ్రామ కార్యదర్శి సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తిలో భూభకాసురుల బాగోతం బట్టబయలు

**-రెవెన్యూ రికార్డుల్లో లేని సర్వే నెంబర్లను పుట్టించిన కేటుగాళ్లు**

**-ఎ1గా ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందేల్లి మహిపాల్ పై కేసు**

**-సేర్వే నెంబర్లు 230 మాత్రమే ఉండగా..**

**తాజాగా 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా**

**-షేక్ అబూ బకర్ ఖాలీద్ ఫిర్యాదుతో కేసు నమోదు పరారీలో నిందితులు**

**కరీంనగర్, జూన్ 17:-**నగరంలోని రేకుర్తి రెవెన్యూ పరిధిలోని 18వ డివిజన్లో భూ బకాసురుల బాగోతం మరోమారు బట్టబయలైంది. రేకుర్తి రెవెన్యూ పరిధిలో 230 మాత్రమే సర్వే నెంబర్లు ఉండగా, తాజాగా 231, 232, 233 అనే నెంబర్లతో ఏకంగా దొంగ సర్వే నెంబర్లను భూమాఫీయా కొత్తగా సృష్టించింది. 227 సర్వే నెంబర్లో షేక్ సాజిదాకు చెందిన 19గుంటల భూమిని పైన తెలిపిన దొంగ సర్వే నెంబర్లను సృష్టించి, నకిలీ భూ పత్రాలు తయారు చేయించి, ఆక్రమించిన అంశంలో కరీంనగర్ ఫతేపురాకు చెందిన షేక్ అబూబకర్ ఖాలీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కరీంనగర్ ఎమ్మెల్యే అనుచరుడు నందెల్లి మహిపాల్ పై ఏ1గా కేసు నమోదయిందని ఫిర్యాదుదారుడు షేక్ అబూబకర్ ఖలీద్ మీడియాకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఫిర్యాదుదారుడు వెల్లడించిన కేసు వివరాల్లోకి వెళితే...రేకుర్తి గ్రామ రెవెన్యూ శివారు సర్వే.నెం.227 లో విస్తీర్ణం 1.20 ఎకరాల భూమి 1954-55 ఖాస్రా పహాని ప్రకారంగా పట్టాదారుల పట్టాదారు అయిన షేక్ సాజిద, తన అమ్మమ్మ, తాత షేక్ సాలం, భర్త షేక్ సాలెహ్ పేరిట పట్టా కలదు. అప్పుడు సాజిద తాత భూములు పంచగా సర్వే.నెం. 227 పూర్తి విస్తీర్ణం 1.20ఎకరాల భూమి, మాఅమ్మ షేఖ్ బీ, తండ్రి షేక్ సాలెహ్ కి ఇచ్చారు. 1954-55 పహాని కాస్తూ కాలంలో హిస్సెదారీ అని కూడా మాఅమ్మ పేరు నమోదు కాబడింది. ఆ తర్వాత మా అమ్మ పేరిట ఉన్న ఆస్తులు వారసులైన మేము పంచుకొనగా సర్వే. నెం.227 లో విస్తీర్ణం 1.20 ఎకరాల భూమిని, పేఖా సాజిదా, తండ్రి పేఖ్ సాలేహ్ కి వచ్చినది తన సోదరుడైన షేక్ అబూబకర్ కు జీపీఏ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి దాకా 2014-15 వరకు పహానిలో కూడా నమోదు అయ్యి వున్నారు. తేది: 18-01-2010 న డాక్యుమెంట్ నెం.10/2010 ద్వారా శేఖా సాజిదా నుండి, షేక్ అబూ బకర్ జీపీఏ తీసుకొని కాస్తూ చేపిస్తున్నారు. 2012లో అస్తపురం సాయిలు, తండ్రి. మల్లయ్య, అస్తపురం తిరుపతి, తండ్రి, కొండయ్య, అస్తపురం మల్లయ్య, తండ్రి. కొమురయ్య నా భూమి మొఖాపైకి వచ్చి నా భూమిని వారి భూమి అని అనగా నేను కొప్పడితే తిరిగి వెళ్ళిపోయి %యా.చీా.307 ాఖీఖీ% 2012 ద్వారా కోర్ట్ లో నా మీద సూట్ వేయగా తేది:08-07-2019 రోజున జడ్జిమెంట్ నా ఫేవర్ లో వచ్చింది. మళ్లీ అప్పీల్ నెం. 11 %ాఖీఖీ% 2024 ద్వారా అప్పీల్ వేసుకున్నారు. అయితే అప్పుడు నా పేర జీపీఏ వున్న భూ విస్తీర్ణం నుండి 2014లో తేది: 24-07-2014 రోజున సెల్ డీడ్ నెం.6281/2014 ద్వారా బండి రఘురాంకి విస్తీర్ణం 2783 చదరపు గజాలు అనగా 0.23 గుంటలు అమ్ముకోగా మిగితా 0.37 గుంటల భూమి అప్పటి నుండి ఇప్పటి వరకు నా అదీనంలోనే ఉంది. ఇట్టి నా మిగులు భూమిని కాజేయలనే దుర్బుద్ధితో నందెల్లి మైపాల్ తండ్రి జనార్దన్, బండిపెల్లి సురేందర్, తండ్రి పర్శరాం, బండారి మారుతి, తండ్రి మల్లయ్య వీరు ముగ్గురు కలిసి పథకం ప్రకారం కుట్ర పన్ని భూమి లేని వారికి భూమి వున్నట్టు సృష్టించి, అస్తపురం సాయిలు, తండ్రి మల్లయ్య పేరిట 0.19 గుంటలు, అస్తపురం తిరుపతి, తండ్రి కొండయ్య పేరిట 0.19 గుంటలు, అస్తపురం మల్లయ్య, తండ్రి కొమురయ్య పేరిట 0.21 గుంటలుగా వున్నట్టు చూయించి ఇలా మొత్తం విస్తీర్ణం 1.19 ఎకరాల భూమిని దొంగ సర్వే నెంబర్లు వేసి (సర్వే నెం.లు 231, 232 మరియు 233) డాక్యుమెంట్ నెం.12965/2013 ద్వారా విక్రయ దస్తావేజు చేసుకొని దాదాపు పది సంత్సరాల తర్వాత నాడు అధికార బీఆర్ఎస్ పార్టీలో స్థానిక మంత్రికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగుతున్న బలంతో నా సర్వే నెం.227లోకి 2023 సంఎలో అక్రమంగా ప్రవేశించి బ్లెడ్ ట్రాక్టర్ తో భూమిని చదును చేస్తున్నారని నాకు సమాచారం అందగా,ఆ పని ఆపమని చెప్పగా పని ఆపమని చెప్పగా, నోటికి వచ్చినట్టు బూతులు తిట్టారన్నారు